క్లుప్తంగా

ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ సందర్శన


పార్థసారథిరెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

ఖమ్మంసహకారనగర్: ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి, రాజ్యసభ సభ్యులు, హెటిరో ఫార్మా అధినేత డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి సోమవారం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పార్థసారధిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ల్యాబ్‌లు ఇతర అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. మహ్మద్ జకీరుల్లా, సీతారాం, సుబ్రహ్మణ్యం, గోపి, రవికుమార్, రమా, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణలోని ప్రింట్, డిజిటల్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల్లో 99 శాతం మంది దిగువ, మధ్య తరగతి, పేద కుటుంబాలకు చెందినవారేనని, వారికి వచ్చే ఆదాయంతో కుటుంబాలు గడవని దుస్థితి ఉన్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై సీఎం కేసీఆర్‌కు నున్నా నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. వృత్తి మీద గౌరవం, గుర్తింపు కోసం బతుకులీడుస్తున్నారు కానీ, బతకలేకపోతున్నారని లేఖలో పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఖమ్మంలోనే ఇచ్చిన హామీ కోసం ఎదురుచూస్తున్నారని, బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభ ఖమ్మంలో ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నారని, ఈ సభ జర్నలిస్టుల సమస్యలకు పరిష్కార వేదిక అవుతుందని, వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతుందని ఆశిస్తున్నామని లేఖలో పేర్కొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

ఖమ్మంరూరల్: అర్హులైన పేదలకు తక్షణమే ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. మండలంలోని ఏదులాపురంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమిస్తున్నందున ప్రభుత్వం అడ్డుకట్ట వేసి పేదలకు ఇళ్ల పట్టాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిద్దినేని కర్ణకుమార్, చెరుకుపల్లి. భాస్కర్, మిడకంటి. చినవెంకటరెడ్డి, ఆర్.రమేష్, టి.మధు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

కూసుమంచి: జిల్లా కేంద్రంలో జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో యూనివర్సిటీని నెలకొల్పేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ యూనివర్సిటీ లేకపోవటంతో పైచదువులు చదివేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మస్తాన్, సుధాకర్, సతీశ్, వెంకటేశ్, లోకేశ్, తరుణ్, వంశీ, గోపి పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	వాల్తేరు వీరయ్య
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	వీరసింహారెడ్డి
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	వాల్తేరు వీరయ్య

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	60		10
బెండకాయ	66	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	36	చుక్కకూర	2
బోడ కాకర	80		10
బీర	70	తోటకూర	2
దొండ	48		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	76		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	5
క్యాబేజీ	16		20
క్యాలీఫ్లవర్	20	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	30		20
బీన్స్	46	-ఖమ్మం వ్యవసాయం	

సందడిగా సంక్రాంతి

- సంబురాలు జరుపుకున్న ప్రజలు
- మురిసిన పల్లెలు

ఖమ్మంగాంధీచౌక్: సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందాలను పంచింది. పల్లె, పట్నం సంక్రాంతి వేడుకల్లో మునిగితేలాయి. మూడు రోజుల పాటు ప్రజలు సంప్రదాయ పద్ధతుల్లో సరదాలు, సంబురాలను జరుపుకున్నారు. అన్నదాతలకు ఇది ప్రత్యేకమైన పండుగ కావడం, కొత్త ధాన్యం ఇంటికి చేరుతున్న వేళ.. అందమైన ముగ్గులు, బొమ్మల కొలువులు, గొబ్బెమ్మలతో మగువలు సందడి చేశారు. పిల్లలు, యువత ఆనందంగా గాలి పతంగులు ఎగురవేశారు. పలు కుటుంబాలలో కొత్త అల్లుళ్లు ఇంటికి రావడంతో సందడి నెలకొంది. ఇక పిండివంటలకు ఈ పండుగ ప్రత్యేకం. శనివారం బోగి పండుగ మొదలు ఆదివారం మకర సంక్రాంతి, సోమవారం కనుమ పండుగలను ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలతో ఊరువాడా మురిశాయి. మగువలు ఇళ్ల ముంగిళ్లలో వివిధ వర్ణాలతో సంక్రాంతి పండుగకు అర్థం తెచ్చేలా ముగ్గులు వేసి మురిసిపోయారు. జిల్లా సరిహద్దుల్లో కోడి పందేలు జోరుగా సాగాయి. ఇక కనుమ పండుగను సోమవారం రైతులు ప్రత్యేకంగా జరుపుకున్నారు. పశు సంపదను లక్ష్మీ స్వరూపంగా భావించి ప్రత్యేక పూజలు చేశారు. పంట చేలపై ఇళ్లలో వండిన పులగాన్ని చల్లుకున్నారు. ఆలయాల్లో, ఇళ్లలో కొందరు గోపూజలు చేశారు. పట్టణాలు, సుదూర ప్రాంతాల నుంచి గ్రామాలకు వచ్చిన ప్రజలు పండుగను ఆనందంగా జరుపుకొని తిరుగు ప్రయాణానికి సన్నద్ధమవుతున్నారు.

శివాలయంలో గోపూజలు

కనుమ సందర్భంగా సోమవారం ఖమ్మం నగరంలోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో గోపూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గుండు లక్ష్మీనారాయణ, కార్యనిర్వహణాధికారి చందూరు రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దాములూరి కృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్తంభాద్రి ఆలయంలో గోదాదేవి కల్యాణం

ఖమ్మం నగరంలోని శ్రీస్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో సోమవారం సంప్రదాయబద్ధంగా గోదాదేవి కల్యాణం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో ఈ కల్యాణ మహోత్సవం జరిగింది.

గోశాలల్లో గోవృషభ పూజ

ఖమ్మంఅర్బన్: కనుమ పండుగను పురస్కరించుకుని సోమవారం నగరంలోని టేకులపల్లిలో ఉన్న శ్రీవెంకటేశ్వర గోశాల, గొల్లగూడెంలోని శారద గోశాలల్లో గోవృషభ పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునే భక్తులు గోశాలల్లోని దేవాలయాల్లో పూజలు చేసి గోవులను పూజించారు. టేకులపల్లి గోశాలలో గోశాల నిర్వాహకుడు, ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో గోవృషభ పూజలు ఘనంగా నిర్వహించారు.

నేలకొండపల్లిలో..

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో సంక్రాంత్రి సంబురాలు అంబరాన్ని అంటాయి. పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, మార్తి కోటి తదితరులు పాల్గొన్నారు. కాగా, కనుమ సందర్భంగా సోమవారం నేలకొండపల్లిలోని గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, మండల కేంద్రంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గులు, కుర్చీ ఆటల పోటీల విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఆర్‌టీఐ కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్, పుల్లయ్య, పగిడికత్తుల రామదాసు, ఝాన్సీలక్ష్మి, మంగతాయి, నాగమణి, కనకపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోదా కల్యాణం

తిరుమలాయపాలెం: మండలంలోని పాతర్లపాడు గ్రామంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వారి ఆలయంలో గోదా కల్యాణం వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉప్పల కృష్ణమూర్తి – లలిత దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో అర్చకులు ప్రతాపురం రవీంద్రాచార్యులు, మధుసూదనాచార్యులు పాల్గొన్నారు.


బహుమతులు అందిస్తున్న గుమ్మడి నర్సయ్య


పాతర్లపాడులో గోదాకల్యాణం దృశ్యం


ఖమ్మంగాంధీచౌక్: గోదాదేవి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


ఖమ్మంఅర్బన్: గోశాలలో గోవులకు పూజలు చేస్తున్న భక్తులు


నేలకొండపల్లి: బోదులబండలో బహుమతులు అందిస్తున్న దృశ్యం


గాంధీచౌక్: సంక్రాంతిని ప్రతిబింబించే ముగ్గు


గాంధీచౌక్: గోపూజ చేస్తున్న భక్తులు

పట్టాలు మంజూరు చేయాలని నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ఖమ్మంసహకారనగర్: కొణిజర్ల మండలంలోని ఉప్పలచలక గ్రామానికి చెందిన పలువురు రైతులు గ్రామంలోని 51, 74, 75 సర్వే నంబర్లలోని 520 ఎకరాల భూములకు పట్టాలు ఇవ్వాలని నగరంలోని ధర్నాచౌక్‌లో రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భుక్యా మాన్‌సింగ్, రైతులు సోమ, జగన్ తదితరులు మాట్లాడుతూ 2018లో ధరణి పోర్టల్ తర్వాత పై 51, 74, 75 సర్వే నంబర్లలో గల భూములకు రెవెన్యూ నుంచి ఫారెస్ట్ అధికారులు పట్టాలు ఇవ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ధర్నాకు సేవాలాల్ సేన రైతు కూలీ సంఘం నాయకులు మద్దతు పలికారు. కిరణ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు


మాట్లాడుతున్న వెంకటరమణ, నాగేశ్వరరావు

ఖమ్మంఅర్బన్: గ్రానైట్ పరిశ్రమలను కాపాడుకునేలా అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాలకతీతంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు గ్రానైట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, రాష్ట్ర నాయకుడు పారా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రానైట్ అమ్ముకోవడానికి మార్కెట్ లేక ఇబ్బంది పడుతుండగా 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ అందిస్తూ ప్రభుత్వం సహకరిస్తోందని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలపై మంత్రులు హరీశ్ రావు, పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్రకు విన్నవించగా, స్పష్టమైన హామీ ఇచ్చారని చెప్పారు. ఈ నెల 18న జరుగుతున్న బీఆర్‌ఎస్ బహిరంగ సభకు గ్రానైట్ పరిశ్రమల యజమానులు, కార్మికులు హాజరుకానున్నామని తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ బాధ్యులు దొడ్డా రాకేశ్, పాటిబండ్ల యుగేందర్, పుసులూరి నరేందర్, వేముల రవికుమార్, ఎస్‌కే ఖాసీం, రఘునాథబాబు, కొమ్ము భాస్కర్ రావు, రవి, ఆకుల నాగేశ్వరరావు, గరుడ రమేశ్, నాగేశ్వరరావు, ఆనందజైన్, సురేశ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన


నిరసన తెలుపుతున్న నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం: దళిత న్యాయవాద దంపతులపై దాడిని నిరసిస్తూ బహుజన జేఏసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. సిటీ బస్టాండ్ నుంచి ర్యాలీగా బయలుదేరి వైరారోడ్, జెడ్పీ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు మాట్లాడుతూ న్యాయవాద దంపతులపై దాడి చేయటం హేయమైన చర్య అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్వంచ రామారావు, గుంతేటి వీరభద్రం, అల్లిక వెంకటేశ్వరరావు, లిక్కి కృష్ణారావు, ఉపేంద్ర, కృష్ణ, రామ్మూర్తి, పద్మాచారి, పెరుగు వెంకటరమణ, భద్రూనాయక్, నాగరాజు, సంజీవరావు, రెహమాన్, రవి, ప్రసాద్, రమ్య, వీరస్వామి, చందర్ రావు, శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అనిత, ప్రవీణ్ పాల్గొన్నారు.

అధికార లాంచనాలతో అంత్యక్రియలు


గాలిలోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు

నేలకొండపల్లి: అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ అంత్యక్రియలను అధికార లాంచనాలతో నిర్వహించారు. మండలంలోని మంగ్రాజుపల్లికి చెందిన తోళ్ల వీరబాబు (54) ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం మృతి చెందగా, స్వగ్రామంలో పోలీసు లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం వీరబాబు భార్య, కుటుంబీకులను పోలీస్ అధికారులు, యూనియన్ నాయకులు ఓదార్చారు.

బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్‌ఎస్ ఏర్పడ్డాక తొలిసారిగా నిర్వహిస్తున్న సభను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పాలేరు నియోజకవర్గ నేతలతో తుమ్మల ఖమ్మంలోని తన నివాసంలో సోమవారం సమీక్షించారు. ఈ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా వేలసంఖ్యలో ప్రజలు సభకు తరలివచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు తమ తమ గ్రామాల ప్రజలతో కలిసి సభకు రావాలే తప్ప ఒక్కొక్కరుగా వాహనాల్లో రావద్దని తెలిపారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

కూసుమంచి: మండలానికి చెందిన ట్రిపుల్ ఐటీ ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రోత్సాహకాలను అందించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలేరుకు చెందిన పెరుగు మోహన్, ఈశ్వరమాధారానికి చెందిన నందిగామ లక్ష్మీనారాయణకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతులను అందజేశారు. తహసీల్దార్ మీనన్, ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య ఈ చెక్కులను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ రాంచందర్‌రావు, రిటైర్డ్ హెచ్‌ఎంలు నర్సింహారావు, కోట్యా పాల్గొన్నారు.

మెడ తెగింది.. ప్రాణాపాయం తప్పింది..

ఖమ్మంఅర్బన్: చైనా మాంజా వాడొద్దని, గాలిపటాలు ఎగురవేసే వారు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు హెచ్చరించినా అటు అమ్మకాలు, ఇటు వాడకం ఆగలేదు. దీంతో ఖమ్మంలో చైనా మాంజా తాకి ఓ యువకుడి మెడపై తీవ్రగాయాలు కాగా, తృటిలో ప్రాణాపాయం తప్పింది. నగరంలోని 14వ డివిజన్ గొల్లగూడెంనకు చెందిన గిరిప్రసాద్ బైక్‌పై ఆదివారం ఇంటికి వెళ్తుండగా, ఒక్కసారిగా ఆకాశం నుంచి గాలిపటం దారం పడి ఆయన మెడకు చుట్టుకుంది. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయం కాగా, ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. అయితే, ప్రాణాపాయం తప్పిందని కార్పొరేటర్ కూరాకుల వలరాజు తెలిపారు.

వివాహితపై వేధింపులు

ఖమ్మంరూరల్: మండలంలోని వెంకటగిరికి చెందిన మహిళను అదే గ్రామానికి చెందిన గొడ్డుగొర్ల సైదులు వేధించడమే కాక అసభ్యంగా ప్రవర్తిస్తుండడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు మహిళ భర్త మూడేళ్ల కిందట మృతి చెందగా, అప్పటి నుంచి సైదులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. ఈ నెల 10న ఆమె బయటకు వెళ్లగా వెకిలిగా వ్యవహరించడంతో ఇంటికి వెళ్లి తల్లికి చెప్పింది. ఇదేమిటని అడిగిన ఆమె తల్లిపై సైదులు దాడి చేయడంతో సోమవారం అందిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటకృష్ణ తెలిపారు.

దాడులను తిప్పికొట్టాలి

ఖమ్మంమామిళ్లగూడెం: దళిత, క్రైస్తవ, గిరిజనులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని పలువురు కోరారు. సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైస్తవ, ముస్లిం, గిరిజన జేఏసీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యం.అజయ్‌బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నాలుగు వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాన్‌బాబు, ఎండీ ఫయాజ్, సామేలు తదితరులు పాల్గొన్నారు.

22న 'నెల నెలా వెన్నెల'

ఖమ్మంగాంధీచౌక్: నెల నెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22వ తేదీన ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటలకు 'ప్రేమతో నాన్న' నాటిక, కుమారి వైష్ణవి నృత్య ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తామని అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, ఏఎస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కంటి వెలుగును నిర్లక్ష్యం చేయొద్దు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ


శంకరగిరితండాలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

నేలకొండపల్లి: ఈనెల 18నుంచి మొదలుకానున్న 'కంటి వెలుగు'పై నిర్లక్ష్యం వహించకుండా ఏర్పాట్లు చేయాలని ఎంపీడీఓ కె.జమలారెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఏర్పాటు చేయనున్న కేంద్రంను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, గుర్తించిన ప్రజలు కేంద్రాలకు వచ్చేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఈజీఎస్ ఏపీఓ సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నంబర్ అనుసంధానం చేసుకోవాలి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు ఆధార్ కార్డు నంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని ఎంపీడీఓ కె.జమలారెడ్డి సూచించారు. మండలంలోని రాజేశ్వరపురం, శంకరగిరితండా గ్రామాల్లో నర్సరీలను సోమవారం పరిశీలించిన ఆయన ఈజీఎస్, పంచాయతీ సిబ్బందికి సూచనలు చేశారు. ఉపాధి హామీ పనిచేసే ప్రతీ ఒక్కరూ ఉపాధి కార్డుతో ఆధార్ నంబర్ అనుసంధానం చేసుకునేలా ఫీల్డ్ అసిస్టెంట్ లేదా పంచాయతీ కార్యదర్శిని సంప్రందించాలని సూచించారు. కాగా, నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో ఈజీఎస్ ఏపీఓ సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు చిరంజీవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలి


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: క్రీడల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులు కేటాయించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడ చింతల రమేష్ డిమాండ్ చేశారు. మండలంలోని చిమ్మపూడిలో సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యాన బోడెపూడి ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల, యువకుల సమస్యలపై పోరాటాతూనే క్రీడల్లో యువత రాణించాలనే ఉద్దేశ్యంతో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సీపీఎం, సీపీఐతోపాటు అనుబంధ సంఘాల నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ప్రాద్దుటూరి వెంకట్‌రెడ్డి, చంద్రమ్మ, రమేష్, జోనె బోయిన నవీన్, దశరథం, వీరబాబు, దొంతు గణేష్, రేమల్లె జైపాల్, రాచర్ల నరేష్, వినోద్, సురేష్, కుదురుపాక సాయి, పావురాల పవన్, షేక్ సమీర్, జోనెబోయిన వెంకటేష్, లోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీలపై నిరసన


సిబ్బందితో వాగ్వాదానికి దిగిన స్థానికులు

నేలకొండపల్లి: విద్యుత్ బిల్లులతో పాటు వసూలు చేస్తున్న ఏసీడీ చార్జీలపై ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని పైనంపల్లిలో సోమవారం విద్యుత్ ఉద్యోగులు ఏసీడీ(అడిషనల్ కన్జమ్షన్ డిపాజిట్) బిల్లులు వసూలు చేస్తుండడంతో పలువురు మండిపడ్డారు. విద్యుత్ సిబ్బందితో వాగ్వాదానికి దిగగా, తామేమీ చేయలేమని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వసూలు చేస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం స్థానికులు బీమాల రవి, తెలగమళ్ల నరేష్, మారగాని వెంకన్న తదితరులు మాట్లాడుతూ విద్యుత్ బిల్లులతో పాటు ఏసీడీ చార్జీలు విధించడం సరికాదని, ఇకనైనా అదనపు భారం పడకుండా చూడాలని డిమాండ్ చేశారు.

'బీఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు'


మాట్లాడుతున్న కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

ఖమ్మంమామిళ్లగూడెం: నీళ్లు, నిధులు, నియామకాల పేరిట ఏర్పడిన తెలంగాణలో అన్ని వర్గాలను మోసం చేసి.. టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్‌గా మార్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభ పేరుతో హడావుడి చేస్తున్న మంత్రులు.. రాష్ట్రానికి, ప్రజలకు ఏం చెప్పారో సూచించాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడగా నాయకులు రుద్రప్రదీప్, శ్యాంరాథోడ్, వీరభద్రప్రసాద్, విజయరెడ్డి, సరస్వతి, ఉపేందర్‌గౌడ్, రాజేశ్‌గుప్త పాల్గొన్నారు.